నల్లమలను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తా

- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్/బ ల్మూర్, డిసెంబర్ 12 : నల్లమలను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తానని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో సీఎం కప్ టోర్న మెంట్స్, మండల స్థాయి క్రీడలను ప్రారంభించి మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం నల్లమల ప్రాంతాన్ని క్రీడల హబ్‌గా మార్చడానికి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో క్రీడల హబ్‌గా మార్చడం జరు గతుందన్నారు. విద్యార్థుల్లో క్రీడలను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ టోర్న మెంట్ గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వారివారి ప్రతిభ కనబరుస్తూ క్రీడలను ప్రోత్స హిస్తుందని పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడి యాన్ని రాజీవ్ ఎన్టీఆర్ మినీ స్టేడియంగా మారుస్తామన్నారు. అదేవి ధంగా అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మా ణానికి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ గురువారం భూమి పూజ చేశారు. అలాగే పట్టణంలో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ భిక్షకు హాజరయ్యారు. అదేవి ధంగా బల్మూర్ మండల కేంద్రంలో రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇంటి నమూనా భవన నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో పేదప్రజలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకునే స్థితిలో లేరన్నారు. పేదలకు సొంత ఇండ్లు కట్టించి ఇవ్వాలనే లక్ష్యంతో అచ్చంపేట నియోజకవర్గంలో 3,500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పార్టీలకతీతంగా అధికారులు నిజ మైన పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సూచించారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి భోజనం పరిశీలించారు. అదేవి ధంగా కేజీబీవీని తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం పరి శీలించారు. కార్యక్రమంలో ఎంఈవో జీవన్‌కుమార్, ఎంపీడీవో వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత, మల్లేశ్, ఉమామహేశ్వర చైర్మన్ బీరం మాధవ డ్డి, నాయకులు వెంకట్ డ్డి, సుధాకర్ గౌడ్ పద్మ, కాశన్న యాదవ్, రాంప్రసాద్, అశోక్, శైలేష్, జంగయ్య, కృష్ణ, ఖదీర్, మోహన్‌రెడ్డి, వెంకటయ్య, తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు, ఏఈ రాజవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మీసేవలో అందుబాటులోకి మరో 9రకాల సేవలు

- అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 12 : రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ద్వారా అందుతున్న 9రకాల సేవలను ఇక నుంచి మీ సేవ ద్వారా అందించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మీ సేవ కేంద్రాలు తగిన చర్యలు తీసుకొని, ప్రజలకు మెరు గైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు గురువారం తెలిపారు. మీ సేవ లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందుబా టులో కొత్త సేవలను తీసుకొచ్చి ప్రభుత్వం సులభతరంగా ధృవపత్రాలను అందుకోవడానికి కొత్తగా ప్రవేశపెట్టిన సేవలు, పరిపాలన ప్రక్రియలను సుల భతరం చేయడంతో ప్రజలకు అవసర మైన ధృవపత్రాలు త్వరగా అందుతాయన్నారు. గ్యాప్ సర్టి ఫికెట్, పౌరుడి పేరు మార్పు, స్థానిక అభ్యర్థి సర్టిఫికెట్, మైనార్టీ సర్టి ఫికెట్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సర్టి ఫికెట్లు, సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసుల సీనియర్ సిటిజన్లు, వన్యప్రాణులచే మానవ హత్య, పశువుల హత్యలకు పరిహారం, సామిల్, టింబర్ డిపో ఫ్రెష్ వంటి 9రకాల సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించేలా చర్యలు చేపట్టి, అందకనుగుణంగా పర్య వేక్షణ తీసుకోవాలని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేశ్‌కుమార్‌ను అదనపు కలెక్టర్ సీతారామారావు ఆదేశించారు.

అదృశ్యమైన వ్యక్తి కోసం గాలింపు

గాలింపు చర్యలు చేపట్టిన సీఐ రవీందర్, అధికారులు

లింగాల, డిసెంబర్ 12 : అటవీ ప్రాంతంలో అదృశ్య మైన వ్యక్తి కోసం గురువారం అచ్చంపేట సీఐ రవీందర్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని ఎర్ర మెట చెందిన చెంచు వ్యక్తి నిమ్మల శంకర్ తన స్నేహితుడు కృష్ణతో కలిసి అటవీ ఉత్ప త్తుల సేకరణ కోసం నల్లమల అడవీ ప్రాంతంలో 28 సెప్టెంబర్ 2024న వెళ్లి అదృశ్య మైన ఘటన పటకులకు విదితమే. అప్పటి నుంచి చెంచులు, పోలీసులు, అటవీ శాఖ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. శంకర్ స్నేహితుడు కృష్ణ ఆచూకీ తెలుపుతానని చెప్పడంతో ఈ విషయాన్ని చెంచులు పోలీసులు, అటవీశాఖ అధికారులతో తెలిపారు. దీంతో మరో ప్రయాత్నంగా అచ్చంపేట సీఐ రవీందర్, అటవీ శాఖ అధికారులు, చెంచులు కలిసి గాలింపు నిర్వహించారు. అయినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించకపోవడంతో వెనుదిరిగారు. కార్యక్రమంలో చెంచులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొనుగోలు కేంద్రంలో మ్యాచర్ చూస్తున్న హన్మంత్‌రెడ్డి

లింగాల, డిసెంబర్ 12 : దళారులను నమ్మి మోసపోకుండా సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సింగిల్ విండో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులు తరుగు, కమీషన్ల చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు. అదేవి ధంగా ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సీవో పాండు, టీఆర్ఎస్ నాయకుడు మాధవులు గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338976-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవద్దు

- కలెక్టర్ సంతోష్

యాప్‌లో వివరాలను అప్‌లోడ్ చేస్తున్న కలెక్టర్ సంతోష్

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 12 : ప్రభుత్వం సన్నరకం వడ్లకు క్వింటాకు రూ.5వందలు బోనస్‌గా ఇస్తోందని రైతులు ఎవరు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ము కోవద్దని కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని దేవునితిర్మాలపూర్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను గురువారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. మండలంలోని పెద్దకార్పాములలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ పరిశీలిస్తూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు సమర్పించిన మాధవి ఇంటి వద్ద స్వత హా లబ్ధిదారుల సమాచారాన్ని కలెక్టర్ ఫొటో దింపి యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో నాగేంద్రం, తాసీల్దార్ మోహన్, డిప్యూటీ తాసీల్దార్ రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

వెల్దండ, డిసెంబర్ 12 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమాసంజీవ్ ఉన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి డ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఖాజానజీమ్ ఆలీ, ప్రిన్సిపాల్ శ్రీధర్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ఎర్ర శ్రీను, ఆలీ, భరత్‌గౌడ్, రమేశ్, తిరుపత్‌రెడ్డి, పీఈటీ రవీందర్, అధ్యాపకులు ఉన్నారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

ఉప్పునుంతల, డిసెంబర్ 12 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం కప్‌లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్స హిచ డానికే సీఎం కప్ టోర్నమెంట్ పోటీలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌లాల్, డీటీ కేశవ్, ఎస్సై వెంకట్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివా స్‌డ్డి, ఎంఈవో చంద్రశేఖర్, ఎంపీవో నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ క్రీడలు

తిమ్మా జీట, డిసెంబర్ 12 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం సీఎం కప్ క్రీడ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మిదేవి గురువారం ప్రకటనలో తెలిపారు. అన్ని క్రీడలలో పోటీలు నిర్వ హిస్తున్నామని, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనాలన్నారు.

జీపీ ఎన్నికలకు 236 పోలింగ్ కేంద్రాలు సిద్ధం

తిమ్మాజిపేట, డిసెంబర్ 12 : తిమ్మాజిపేట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం 236 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో లక్ష్మిదేవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వ హిచారు. గ్రామాల్లో అందు బాటులో ఉన్న పాఠశాలలు, గ్రామ పంచాయతీ భవనాలల్లో వార్డుకు ఒకటి చొప్పున కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఈ వివరాలను పార్టీ నాయకుల ముందు ఉంచగా, వారి నుంచి ఎలాంటి అభ్యంతరం వ్యక్తం కాలేదని, ఈ వివరాలను ప్రచురించినట్లు తెలిపారు.

వర్గీకరణబిల్లు పెట్టకుంటే ఆందోళనకు దిగుతాం

వెల్దండ, డిసెంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిలకు లొంగకుండా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఏబీసీడీ వర్గీకరణ బిల్లు అమలు చేయాలని, లేనిచో ఆందోళనకు దిగుతామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పోలే రాజు మాదిగ అన్నారు. గురువారం మండలంలోని పెద్దాపూర్‌లో ఏర్పాటు చేసిన మాదిగ కులస్తుల సమావేశంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు సాయిలు, రాజు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ సాధానే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. త్వరలో కల్వకుర్తిలో మాదిగ కులస్తులతో భారీ బహిరంగ సభ నిర్వ హిస్తాకున్నారు. కార్యక్రమంలో నాయకులు రామరాజు ఉన్నారు.

జెడ్పీ పాఠశాలలో మోడల్ గ్రామపంచాయతీ ఎన్నికలు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 12 : మండలంలోని పెద్దకార్పాములలోని జెడ్పీ పాఠశాలలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలపై విద్యార్థులకు అవగా హన కల్పించేందుకు మోడల్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పాఠశాల ఉపా ధ్యాయులు ఏర్పాటు చేశారు. విద్యార్థులతో నిర్వ హిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలను గ్రామస్తులు తిలకించారు. ఈ మోడల్ గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో సర్పంచ్‌గా విద్యార్థి రాజశేఖర్, వార్డు సభ్యులుగా మల్లేశ్, మహలక్ష్మి, హారిక, చరణ్, సురేశ్ లు గెలుపొందారు. గెలు పొందిన వారికి ధృవీకరణ పత్రాలను సైతం ఎన్నికల నిర్వాహణ అధికారులుగా వ్యవహరించిన ఉపాధ్యా యులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జియావుద్దీన్ ఉన్నారు.

ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు

వెల్దండ, డిసెంబర్ 12 : మండలంలోని రాచూర్ గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయ ణడ్డి ద్వారా రూ.5లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం అందుకు సంబం ధించిన ప్రొసిడిం గ్‌ను యువ నాయకుడు శ్రీనివాసులు, సంఘం సభ్యులకు అందజేశారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాసీల్దార్

కోడేరు, డిసెంబర్ 12 : కోడేరులోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో తాసీల్దార్ విజ య్‌కుమార్ గురువారం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలను సందర్శించి వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఆయన వెంట ఆర్ ఐ సురేందర్, జంబులయ్య పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 12 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సజా వూ నిర్వహిం చడానికి ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎంపీడీవో మధుసూన్‌గౌడ్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల బాధ్యులతో అఖిల పక్ష సమా శాన్ని నిర్వ హిచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు.

14న డైట్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవం

నాగర్‌కర్నూల్ టౌన్ డిసెంబర్ 12 : ఈనెల 14వ తేదీ జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలో డైట్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామరావు, అటవీ శాఖాధికారి రోహిత్ గోపిడితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీన జిల్లాలోని 157 విద్యా సంస్థల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పిల్లలకు అందించే డైట్ ఛార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాల్లో, పాఠశాలల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని పేర్కొన్నారు. వంట ఏజెన్సీలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్, డీఈవో రమేశ్, బీసీ సంక్షేమ శాఖ ధికారి ఖాజా నజీమ్, జిల్లా ఎస్సీ సంక్షేమా ధికారి రామ్‌లాల్, ఎట్టీ ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి ఫిరంగి, డీసీవోలు పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- డీఈవో రమేశ్‌కుమార్

రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

చారకొండ, డిసెంబర్ 12 : ఉపాధ్యాయులు విధులను నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, సమయపాలన పాటించాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ విద్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు రికార్డులను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామార్థ్యాన్ని మెరు గుపర్చేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ తీసు కోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్య మైన భోజనం, మెనూ ప్రకారం అందించాలన్నారు. కేజీబీవీలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో మండల స్థాయి క్రీడాల పోటీలను తాసీల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్ కూస్సేన్, ఎంఈవో జాన్సీరాణితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భగవాన్‌డ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- మలేరియా జిల్లా ప్రోగ్రాం అధికారి రాజశేఖర్



కోడేరు మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న 108 వాహనం

కోడేరు, డిసెంబర్ 12 : 108 వాహనం సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోహాలని మలేరియా జిల్లా ప్రోగ్రాం అధికారి రాజ శేఖర్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు కోడేరు మండలానికి కొత్తగా 108 వాహనం ఏర్పాటు చేశామన్నారు. ఈ వాహనం కోడేరులోని మండల పరిషత్ కార్యాలయంలో 24 గంటలు ప్రజలకు అందుబా టులో ఉంటుందని చెప్పారు. ప్రజలు వివిధ కార ణాలతో అత్యసవర పరిస్థితుల్లో 108 వాహనానికి ఒక్క ఫోన్ కాల్ చేస్తే వారికి వాహనం అందు బాటులోకి వచ్చి సేవలను అందిస్తుందన్నారు. కోడేరు మండలంలో అత్యసవర పరిస్థితుల్లో వై ద్యం అందక చాలా మంది మృత్యు వాత పడిన ఘటనలు ఉన్నందునా వాటిని అధిగమిచేందుకు 108 వాహనాన్ని సమకుర్చామన్నారు. మం డలంలో గిరిజనతండాలు అధికంగా ఉండడంతో వారికి సరైన వై ద్య సేవలు అందించడానికి 108 వాహనాన్ని జిల్లా అధికారులు అందుబా టులో పెట్టినట్లు ఆయన వివరించారు. ఈ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసు కోహాలని ఆయన కోరారు.

ఈగలపెంటలో యూట్యూబర్ హర్ష

ఈగలపెంటలోని గెస్ట్‌హౌస్‌లో యూట్యూబర్ హర్షసాయి

దోమల మెట, డిసెంబర్ 12 : శ్రీశైలం క్షేత్రాన్ని గురువారం యూట్యూబర్ హర్షసాయి సందర్శించారు. ఆలయంలోని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తిరుగు ప్రయా ణంలో అమ్రాబాద్ మండలం ఈగలపెంట కేపీ గెస్ట్ హౌస్‌లో కొద్దిసేపు సేదతీరారు. స్థానికులతో మాట్లాడారు. యూట్యూబ్ చానల్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేదల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు.

రుక్నుద్దీన్ మృతి పార్టీకి తీరని లోటు

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 12 : మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్నుద్దీన్ మృతి పార్టీకి తీరని లోటని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్నుద్దీన్ మృతిచెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళ్పించారు. అనంతరం అతడి కుటుంబసభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పట్టణా ధ్యక్షుడు మధు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మనో హల్ డ్డి, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఖాజా, నాయకులు మల్లే శ్‌యాదవ్, కిశోర్, తిరుపతి, గణేశ్ ఉన్నారు.

పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించాలి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్‌రూరల్, డిసెంబర్ 12 : పుట్టుకతో వచ్చే లోపాలను వెంటనే గుర్తించి సకాలంలో అవసరమైన చికిత్స అందించడంతో ఆ లోపాలను అధిగమించవచ్చని జిల్లా వైద్యా రోగ్య శాఖ అధికారిణి స్వరాజ్యలక్ష్మి ఆర్ బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీం వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమ వైద్యాధికారులుపై, సిబ్బందికీ సమీక్షా సమావేశం నిర్వ హిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులను పరీక్షించిన తర్వాత గుర్తించిన అనా రోగ్య సమస్యల నుంచి బయట పడేంత వరకు వారిని ఫాలో-అప్ చేయాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులందరికీ సీక్వేల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వ హిచాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి రవికుమార్, డిప్యూటీ డీఎం హెచ్‌వో వెంకటదాస్, డాక్టర్ భీమానాయక్, మొబైల్ హెల్త్ టీం వైద్యా ధికారులు, ఎంపీహె చ్ఈవో విజయ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, డిసెంబర్ 12 : ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. టీయూఎఫ్ఐడీసీ నిధులతో మున్సిపాలిటీలోని 3,6,17వ వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరి శీలించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్యప్రకా శ్‌రావు, ఎజాస్, మసూద్, మాజీ సర్పంచ్ ఆనం ద్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాం డ్డి, సతీశ్, లింగా డ్డి, చంద్ర శేఖర్, సంతోష్‌రెడ్డి, భీమయ్య, శివ, అసిస్టెంట్ ఇంజినీర్, షబ్బీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

15న షూటింగ్ బాల్ ఎంపిక

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 12 : ఈనెల 15న నాగర్‌కర్నూల్ జిల్లా షూటింగ్ బాల్ అసో సియేషన్ ఆధ్వర్యంలో మెన్, ఉమెన్ షూటింగ్ బాల్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్టేట్ షూటింగ్ బాల్ అసో సియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఐలయ్య ఆదేశాల మేరకు 43వ షూటింగ్ బాల్ సీనియర్ మెన్, ఉమెన్ జిల్లా ఎంపికలు అచ్చంపేట పట్టణంలోని గౌతమి హైస్కూల్‌లో ఈనెల 15వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు పాఠశాలలో వారి ఆధార్ కార్డులతో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్స్ నల్గొండ జిల్లాలో ఈనెల 23, 24, 25వ తేదీల్లో జరు గతాయని తెలిపారు. వివరాలకు 9010448920, 7981663819లకు సంప్రదించాలని తెలిపారు.

కనీస వేతన సదుపాయం కల్పించాలి

నాగర్‌కర్నూల్ టౌన్ డిసెంబర్ 12 : కేజీబీవీ, సీఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లను విద్యాశా ఖలో విలీనం చేసి వారికి కనీస వేతన సదుపాయం కల్పించాలని పీఆ ర్టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెలో భాగం